## Dr. RAMANADHAM MEMORIAL HALL COMMITTEE

1. Dr. Amjad Ali, M.B.B.S — President
2. Kaloji Narayana Rao, Poet — Member
3. Macherla Jagannadam "
   (Ex-MLA, DDC- Secretary)
4. Dr. G.VenkatRao, M.S "
   Orthopaedician
5. Dr. M. Venkateswar Rao, "
   M.B.B.S. F.R.C.S
6. Dr. P. Narasimha Reddy, "
   M.B.B.S.,Dch.M.D
7. Dr. V.LaxminarasimhaRao "
   M.B.B.S. Asst. Prof. K.M.C
8. V. L. Narasimha Rao "
   Correspondent, Indian Express
9. Prof. V. Bhaskar Rao, "
   Principal. K.U
10. Prof. P. Kishtiah, K.U "
11. Prof. Siva Ramakrishna, K.U. "
12. Prof. Ramakoti Sastry, K.U. "
13. Basvaraju Saraiah, "
    Municipal Councilor
14. P. Sathi Reddy, President, "
    NGO's Union, Warangal.
15. B. Krishna Murthy, "
    Bharath Engg. works, Warangal
16. P. Laxminarayana, "
    Head Cashier, SBH
17. A. Satyanarayana, "
    Chartered Account

## డా॥ రామనాథం స్మారక భవననిర్మాణ కమిటీ

1. డా. అంజద్ అలీ, యం.బి.బి.యస్ — అధ్యక్షుడు
2. కాళోజి నారాయణరావు, కవి — సభ్యుడు
3. మాచర్ల జగన్నాథం ,,
   (ఎక్స్- యం.ఎల్.ఎ, డి.డి.సి. సెక్రటరీ)
4. డా. జి. వెంకట్రావు, యం.ఎస్ ,,
   ఆర్థోపెడిషియన్
5. డా. యం. వెంకటేశ్వరరావు, ,,
   యం.బి.బి.ఎస్. ఎఫ్.ఆర్.సి.ఎస్
6. డా. పి. నరసింహారెడ్డి, ,,
   యం.బి.బి.ఎస్., డి.సిహెచ్. యం.డి
7. డా. వి. లక్ష్మీనరసింహారావు ,,
   అసిస్టెంట్ ప్రొఫెసర్, కె.యం.సి
8. వి.ఎల్. నరసింహారావు, ,,
   కరస్పాండెంట్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్
9. ప్రొ. వి.భాస్కరరావు, ప్రిన్సిపాల్, కె.యు. ,,
10. ప్రొ. పి. కిష్టయ్య, కె.యు ,,
11. ప్రొ. శివరామకృష్ణ కె.యు. ,,
12. ప్రొ. రామకోటిశాస్త్రి, కె.యు. ,,
13. బసవరాజు సారయ్య, కౌన్సిలర్ ,,
14. పి. సత్తిరెడ్డి, ప్రెసిడెంట్,
    యన్.జి.ఓస్‌యూనియన్, వరంగల్ ,,
15. బి. కృష్ణమూర్తి,
    భారత్ ఇంజనీరింగ్‌వర్క్స్, వరంగల్ ,,
16. పి. లక్ష్మీనారాయణ, ,,
    హెడ్ కాషియర్, ఎస్.బి.ఐ.
17. ఎ. సత్యనారాయణ, చార్టర్డ్ అకౌంటెంట్ ,,

# AN APPEAL



# ఒక విన్నపం

Dr Adunuthala Ramanadham was a pediatrician of warangal. For more than twenty years he gave succour to the children of the poor and the lower middle classes of the district. Before that he taught for a short while at Kakatiya Medical College. His soft voice, gentle manners and concern for the suffering people made him one of the most beloved practitioners of the profession.

Dr Ramanadham was not just a medical practitioner. He was a humanist who reacted strongly against injustice. Every fight for justice and equality found a sympathiser in him. Every situation of distress found an immediate response from him, both as a doctor and as a human being. When an unprecedented tidal wave hit Diviseema of Krishna district in 1977, he was one of the first doctors to rush to the devastated area and set up a medical camp. When government doctors went on a long strike in the year 1981, along with Dr Amjad Ali he set up a free clinic near the government hospital at Warangal. From inter-caste marriages to the struggles of landless labourers for land and wages, every struggle for progress and justice elicited a sympathetic response from him.

He was one of the builders of the civil liberties movement in Andhra Pradesh. In a period of rising police lawlessness he stood staunchly for the constitutionally guaranteed rights of the people, especially of the rural poor, who are the most vulnerable. For this he paid with his life. The rulers of this country have always exhibited extreme intolerance towards those who speak of their misdeeds. Such critics have paid the price of losing their jobs, freedom and sometimes their lives also. Dr Ramanadham was jailed once during the Emergency and later in January 1985; and on 3 September 1985 he was shot dead by the police while attending to his work in his clinic on Jaya Prakash Narayan Road, Warangal.

This uncompromising votary of civil liberties had one dear wish. He wanted to be instrumental in building a meeting hall, a hall of liberty, where persons of every political persuasion could hold meetings and express their views, however critical they may be of the ideas that are currently acceptable or convenient for persons in power. This wish could not be fulfilled during his life time, but his wife Smt Lakshmi has expressed the desire to fulfill the wish posthumously. She has agreed to donate a plot of land in Warangal town to this end, and Andhra Pradesh Civil Liberties Committee, the organisation of which he was Vice-President at the time of his death, has requested us to undertake the job of constructing a memorial hall of the kind he wished.

This is a task in the cause of the political liberty of the people of India. In a period of increasing political crisis, safe-guarding political liberty is the basic duty of all of us. We therefore appeal to you to donate liberally for the construction of the hall, and thereby fulfill the dream of a man who died so that we may all live a little more freely.

Dr. A.Ramanadham Memorial Hall Committee
Warangal.

3 Sept 1990.

డాక్టర్ ఏడునూతుల రామనాథంగారు వరంగల్‌కు చెందిన పిల్లల వైద్యుడు. ఈ జిల్లాలోని పేదకుటుంబాల పిల్లలకు 20 ఏళ్ళకు పైగా వైద్యం చేశారు. కొంతకాలం కాకతీయ వైద్యకాళాశాలలో చదువుచెప్పారు. తన మంచితనంతో, సౌమ్యగుణంతో ప్రజల బాధలపట్ల తనకున్న సానుభూతితో అసాధారణమైన మన్నన పొందారు.

డాక్టర్ రామనాథం కేవలం వైద్యుడు మటుకేకాదు. ఆయన అన్యాయాన్ని బలంగా వ్యతిరేకించిన మానవతావాది. న్యాయంకోసం, సమానత్వంకోసం జరిగిన ప్రతిపోరాటానికి సానుభూతి చూపారు. ప్రజలు ఎక్కడ బాధలోవున్నా ఒక వైద్యుడుగానూ, మనిషిగానూ స్పందించారు. 1977లో అసాధారణమైన ఉప్పెన దివిసీమను తాకినప్పుడు ఆప్రాంతానికి వెంటనే వెళ్ళి వైద్యశిబిరం నెలకొల్పిన డాక్టర్లలో ఆయనొకరు. ప్రభుత్వ డాక్టర్లు 1981వ సంవత్సరంలో దీర్ఘకాలం సమ్మెచేసినపుడు వరంగల్ ప్రజలకోసం ఆయన డాక్టర్ అంజద్ ఆలీతో కలిసి ఉచిత వైద్య శిబిరం నడిపారు. కులాంతర వివాహాల నుండి భూమికోసం కూలికోసం పేదలు చేసిన పోరాటాల దాకా అభ్యుదయాన్ని, సమానత్వాన్ని ఆకాంక్షించే ప్రతిపోరాటానికి ఆయన సానుభూతితో స్పందించారు.

ఆయన మన రాష్ట్ర పౌరహక్కుల ఉద్యమ నిర్మాతల్లో ఒకరు. పోలీసు జులుం పెరిగిపోతున్న తరుణంలో ఆయన రాజ్యాంగం ప్రజలకు, ముఖ్యంగా అత్యంత బలహీనులైన గ్రామీణ పేదలకు భరోసా యిచ్చిన హక్కుల సంరక్షణ కోసం గట్టిగా పోరాడారు. దానికి తన ప్రాణాన్నే మూల్యంగా చెల్లించారు. తమ దుర్మార్గాలను ఎత్తిచూపే వాళ్ళపట్ల తీవ్రమైన అసహనం ప్రదర్శించడం మనదేశ పాలకుల నైజం. అటువంటి విమర్శకులందరూ తమ ఉద్యోగాలను, స్వేచ్ఛను, కొన్ని సందర్భాలలో ప్రాణాల్ని గూడా పణంగా చెల్లించారు. డాక్టర్ రామనాథం ఎమర్జెన్సీలో ఒకసారి, 1985 జనవరిలో మరొకసారి అరెస్టయ్యారు. చివరికి 1985 సెప్టెంబర్ 3వ తేదీన వరంగల్‌లోని జయప్రకాశ్ నారాయణ్ రోడ్డు మీది తన క్లినిక్‌లో పనిలో నిమగ్నమై వున్న డాక్టర్‌గారిని పోలీసులు కాల్చిచంపారు.

పౌరహక్కుల కోసం రాజీఎరుగని పోరాటం చేసిన డాక్టర్ గారికి ఒక ప్రియమైన కోరిక వుండేది. తన చొరవతో వరంగల్‌లో ఒక సభాస్థలాన్ని నిర్మించాలనీ, ఆస్థలంలో అన్ని రాజకీయ భావాలుగల వారికీ సమావేశాలు జరుపుకునే స్వేచ్ఛ వుండాలనీ, అప్పటిపాలకుల ఆమోదానికి నోచుకోని విమర్శను వ్యక్తపరచడానికి సైతం అవకాశం వుండాలనీ ఆయన భావించారు. ఆయన జీవితకాలంలో తీరని కోరిక యిప్పటికైనా తీర్చాలని ఆయన సతీమణి శ్రీమతి లక్ష్మిగారికోరిక. దాని కోసం ఆమె వరంగల్ పట్టణంలో కొంత స్థలాన్ని యిచ్చారు. ఆయన కోరిక మేరకు సభాస్థలాన్ని నిర్మించే బాధ్యతను ఆయన ఉపాధ్యక్షుడుగా వున్న ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం మా మీద పెట్టింది.

ఈ పని భారత ప్రజల రాజకీయ స్వేచ్ఛను కాపాడే కర్తవ్యంలో భాగమైనది. రాజకీయ సంక్షోభం రోజా రోజుకు పెరిగిపోతున్న తరుణంలో రాజకీయ స్వేచ్ఛను కాపాడడం మనందరి ప్రాథమిక కర్తవ్యం. ఈ సభాస్థలం నిర్మాణానికి మీరు విరివిగా విరాళాలు యివ్వాలని, మనం మరింత స్వేచ్ఛగా జీవించడం కోసం తన జీవితాన్ని అర్పించిన డాక్టరుగారి కోరికను నిజం చేయడం కోసం సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

డాక్టర్ రామనాథం మెమోరియల్ హాల్ కమిటీ,
వరంగల్

3 సెప్టెంబర్ 1990.